తల్లిపాలే శిశువుకు శ్రేష్టం


జనగామ రూరల్: అవగాహన కల్పిస్తున్న ఏసీడీపీఓ విక్టోరియా


దేవరుప్పుల: ప్రతిజ్ఞ చేయిస్తున్న సర్పంచ్‌లు, అంగన్‌వాడీలు

జనగామ రూరల్: తల్లిపాలే శిశువుకు శ్రేష్టమని ఏసీడీపీఓ ఇ.విక్టోరియా అన్నారు. గురువారం పోషణమాసోత్సవాల్లో భాగంగా చౌడారంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులకు, కిషోర బాలికలకు, గర్భిణులకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ ముక్క రాజయ్య, జగదాంబ, రేణుక, యదమ్మ, పుష్ప పాల్గొన్నారు.

పట్టణంలో..

పోషణ మాసం సందర్భంగా పట్టణంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సూపర్‌వైజర్ పూర్ణిమ, కమలమ్మ, ఇందిర పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

లింగాలఘణపురం: మండలంలోని సిరిపురం, వడిచర్ల గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాస కార్యక్రమంలో భాగంగా పోషక ఆహారంపై సూపర్‌వైజర్లు హంసమ్మ, సావిత్రి అవగాహన కల్పించారు. సిరిపురం యూపీఎస్‌లో విద్యార్థులకు యోగాసనాలు నేర్పించారు. హెడ్మాస్టర్ రవిశంకర్, అంగన్‌వాడీ టీచర్లు మహేశ్వరి, మంగ, వడిచర్లలో సర్పంచ్ కృష్ణ, ఎంపీటీసీ మంగమ్మ, అంగన్‌వాడీ టీచర్లు ఎల్లమ్మ, పుష్పలత, సరోజిని, ఇందిర, ఏఎన్ఎం సుగుణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం

బచ్చన్నపేట: ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటామని అంగన్‌వాడీ టీచర్ ప్రేమలక్ష్మి అన్నారు. పోషణ మాసంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరభ్యాసం చేయించారు.

బమ్మెర పెద్దతండాలో..

పాలకుర్తి: మండలంలోని బమ్మెర పెద్దతండాలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మల్లీశ్వరి పోషణ మాస కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, పిల్లలు పోషకాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. వార్డు మెంబర్ బాలు, ఎం. కమల, రంగమ్మ, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ సేవలను వినియోగించుకోవాలి

దేవరుప్పుల: సంపూర్ణ ఆరోగ్యంతోపాటు ఓనమాలు దిద్దేవరకూ విస్తృత సేవలు అందించే ఐసీడీఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్‌లు బిల్లా అంజమ్మ, వంగ పద్మ సూచించారు. గురువారం మండలంలో ఊరూరా కొనసాగుతున్న పోషణ మాసోత్సవాల భాగంగా కామారెడ్డిగూడెం, చిన్నమడూరు అంగన్‌వాడీ కేంద్రాల వద్ద పోషణ ఆవశ్యకతపై అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసనం, అక్షరభ్యాసం, చేతుల పరిశుభ్రత వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఆరోగ్య ఉపకేంద్రం వైద్యులు మనోజ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్వరున్నీషా బేగం,శ్రీదేవి, హెచ్ఎం రమేష్‌బాబు, అంగన్‌వాడీ టీచర్లు దేవేంద్ర, నిర్మల, హైమావతి, నర్మద, లలిత, రాములమ్మ ,ఉమ,భారతి ,ఏఎన్ఎంలు వసంత, బాగ్యలక్ష్మి, మహిళ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులకు పెద్దపీట


మల్లన్నగండిలో చేపపిల్లలను వదులుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, నాయకులు

నర్మెట: పలు సంక్షేమ పథకాలు అమలుచేసి సబ్బండవర్గాలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి కేసీఆర్ కులవృత్తులకు జీవం పోశారని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, జెడ్పీ కోఆప్షన్ ఎండీ గౌస్ అన్నారు. మండలంలోని మల్లన్నగండి రిజర్వాయర్‌లో గురువారం రెండు లక్షల చేపపిల్లలను వదిలిన సందర్భంగా వారు మాట్లాడారు. డీఎఫ్ఓ నాగులు, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు సురేష్, కోఆర్డినేటర్ సుధాకర్, మత్స్య కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శివరాజ్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో బయటపడిన వర్గపోరు

మల్లన్నగండి రిజర్వాయర్‌లో గురువారం నిర్వహించిన చేపపిల్లల కార్యక్రమం బీఆర్ఎస్‌లోని వర్గపోరుకు వేదికగా మారింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హాజరుకావాల్సి ఉండగా.. చివరి నిమిషంలో తాను రావడంలేదని, కార్యక్రమం నిర్వహించాలని స్థానిక నాయకులకు ఆయన ఫోన్ ద్వారా సూచించారు. దీంతో ఎంపీపీ గోవర్ధన్, జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, మండల కోఆర్డినేటర్ నీరటి సుధాకర్, సర్పంచ్‌లు రామిని శివరాజు, శ్రీను, స్వేతా కిషన్, కిరణ్ అధికారులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేసమయంలో అక్కడికి చేరుకున్న వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, నర్మెట సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి తాము రాకుండానే కార్యక్రమాన్ని ఎలా నిర్వహిస్తారంటూ నిలదీయడంతో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. కొద్ది రోజులుగా నివురుగప్పిన నిప్పులా ఉన్న వర్గపోరు బయట పడటంతో అధికారులు, నాయకులు విస్తుపోయారు.

'సదరం' సందడి


మీసేవ వద్ద బారులుదీరిన దివ్యాంగులు

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని మీ సేవ కేంద్రం వద్ద సదరం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన దివ్యాంగుల సందడి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం సదరం సర్టిఫికెట్ జారీ చేసేందుకు అర్హుల నుంచి స్లాట్ బుకింగ్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించేందుకు గడువు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పలు గ్రామాల నుంచి భారీ సంఖ్యలో దివ్యాంగులు గురువారం మీ సేవ కేంద్రం వద్దకు రాగా కేవలం నలుగురికి సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియ మాత్రమే పూర్తైంది. స్లాట్ బుకింగ్‌కు దరఖాస్తు గడువు పెంచాలని దివ్యాంగులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత


పూజ చేస్తున్న సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై రఘుపతి

రఘునాథపల్లి: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ మహాదేవస్వామి ఆలయంలో అమావాస్యను పురస్కరించుకొని నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఆయన ఎస్సై చాగర్ల రఘుపతితో కలిసి పాల్గొన్నారు. వేదపండితులు పిండిప్రోలు శ్రీనివాస్‌శర్మ మంత్రోచ్చారణాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అధ్యాత్మిక చింతనతో భక్తి భావం అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బచ్చు రాములు జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీనివాస్–లక్ష్మి దంపతులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల ఉపేందర్, వేదకుమార్, ఓరుగంటి శంకర్‌లింగం, వినయ్‌కుమార్, పోషనాథం, సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పత్రాల అందజేత



బచ్చన్నపేట: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు పర్మనెంటు చేసిన పత్రాలను ఎంపీడీఓ రఘురామకృష్ణ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కృష్ణంరాజు, కార్యదర్శులు రేవతి, సతీష్‌రెడ్డి, రూపాచైతన్య, భాను, ప్రశాంత్, శేఖర్, రమేష్, శ్రీనివాస్‌చారి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

జనగామ రూరల్/పాలకుర్తి/రఘునాథపల్లి/దేవరుప్పుల: వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్‌ల ఆధ్వర్యాన మండల కేంద్రాల్లో చేపట్టిన దీక్షలు గురువారం కొనసాగాయి. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు దీక్షకు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. ఆయా కార్యక్రమాల్లో మోచి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజమౌళి, టీడీపీ రాష్ట్ర నాయకుడు ఉమ్మగోని నర్సయ్య, సీపీఎం నాయకులు, కొయ్యడ మల్లేష్‌మాదిగ, చింతల యాదరిరి, పైస రాజశేఖర్, నిర్మాల భాస్కర్ పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన అవసరం

స్టేషన్‌ఘన్‌పూర్ : 18 ఏళ్లు నిండిన యువకులు ఓటు హక్కు విలువ, ఓటింగ్ విధానంపై అవగాహన కలిగి ఉండాలని, ఓటు లేకుంటే ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వీప్ అంశంపై అవగాహన కల్పించారు. ఆర్ఐ అర్జున్, కళాశాల ప్రిన్సిపాల్ కాశహస్తి, వైస్ ప్రిన్సిపల్ సమ్మయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయండి


మాట్లాడుతున్న జెడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి

లింగాలఘణపురం: జిల్లా కేంద్రంలో ఈ నెల 15న జరిగే మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మెల్సీ, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి ఆదేశాల మేరకు సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా 9 మెడికల్ కళాశాలలను వర్చ్యువల్‌గా ప్రారంభించే కార్యక్రమంలో భాగంగా జనగామలో కూడా జరుగనుందని, అనంతరం నిర్వహించే సభకు ప్రజలను తరలించేందుకు సన్నాహక సమావేశం మండల కేంద్రంలోని గౌడ సంఘ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం ప్రతి జిల్లాకు మెడికల్ కళాశాల ఏర్పాటుతో పేద విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. సభకు మండలం నుంచి అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు నాగేందర్, సర్పంచ్‌లు శ్రీధర్, కృష్ణ, కళ్లెం పీఏసీఎస్ చైర్మన్ ఉపేందర్, మల్లేశం, నాయకులు శ్రీనివాసురెడ్డి, నాగరాజు, రాంచందర్, శంకరయ్య, యాదగిరి, వీరయ్య పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన


ఉద్యోగుల పోతరాజు విన్యాసాలు

జనగామ: తెలంగాణ ప్రభుత్వం తమ ఉద్యోగాలను రెగ్యులర చేయాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు పోతరాజుల విన్యాసాలు, బోనాల జాతరతో పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి వినూత్న నిరసన తెలిపారు. దీక్షలు గురువారం నాటిని 11వ రోజుకు చేరుకున్నాయి. దీక్షా శిబిరం నుంచి బోనాలతో ర్యాలీగా ఆర్టీసీ చౌరస్తా అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. కాంట్రాక్టు మహిళా ఉద్యోగులు బోనాలు తీయగా, పురుషులు పోతరాజుల విన్యాసాలతో తమ ఆవేదన, డిమాండ్‌ను వ్యక్తం చేశారు. అక్కడ నుంచి పోచమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జేఏసీ ప్రతినిధులు గోలి రవీందర్ రెడ్డి, తాడోజు రమేష్, బైరగోని దయాకర్ గౌడ్, అంకేశ్వరపు హరిప్రసాద్ మాట్లాడుతూ విద్యాశాఖలో ఏళ్ల తరబడి విధులు నిర్వర్తిస్తున్నా రెగ్యులర్ చేయడం లేదన్నారు. 18 ఏళ్లపాటు శ్రమ దోపిడీకి గురవుతున్నామన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. మేకల సుమలత, పోల రాజేశ్వరి, వీరగోని మంజుల, వడకాని రజిత, రమణ కుమార్, పుష్పలత, మహాలక్ష్మి, కుసుమ రజిత, మహాలక్ష్మి, జ్యోతి, రాధిక, ప్రజ్ఞాపురం వెంకటేశ్వర్లు, జ్ఞానానందం, బాకీ వెంకటేశ్వర్లు, సమ్మయ్య, లింగయ్య, గోరంట్ల యాదగిరి, రొయ్యల రాజు, బక్కం రాజ్ కుమార్, సురేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి


మాట్లాడుతున్న ఏసీపీ రవిచందర్

జఫర్‌గఢ్: వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని వర్ధన్నపేట ఏసీపీ రఘుచందర్ కోరారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అర్యవైశ్యభవనంలో వినాయక ఉత్సవాలు, ఈద్ ఉల్ నబి పండుగల నిర్వహణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై మహేందర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఏసీపీ పాల్గొని మాట్లాడారు. వినాయక చవితి, మిలాద్ ఉన్ నబి వేడుకలు ఒకే రోజు వస్తున్నాయన్నారు. ఈ పండుగలను హిందూ, ముస్లింలు ఆనందంగా శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్, ఎంపీపీ రడపాక సుదర్శన్, ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతి రజిత యాకయ్య, సర్పంచ్ బాదావత్ దేవి రవినాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నెబోయిన భిక్షపతి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సదయ్యగౌడ్, ఎండి అఖిల్‌మైనోద్దీన్, గీతాంజలి ప్రిన్సిపాల్ మేర్గు నర్సింగంగౌడ్, డాక్టర్ సోమనారాయణ, గణేశ్ మండపాల నిర్వాహకులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం


జఫర్‌గఢ్: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

జఫర్‌గఢ్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి హైదరాబాద్‌లో చేపట్టిన దీక్షను పోలీసులచే భగ్నం చేయించడాన్ని నిరసిస్తూ ఆపార్టీ మండల అధ్యక్షుడు తాటి సురేష్‌గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాయకులు ఎండి వలిపాష, బుర్ర తిరుపతిగౌడ్, కోరుకొప్పుల నాగేష్‌గౌడ్, గడ్డం లింగస్వామి, ఎస్ రమేష్, దుద్దుల చంద్రమౌళి, కట్ట సురేందర్ పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో బీజేపీ నాయకులు

చిల్పూరు: కిషన్‌రెడ్డి దీక్షను పోలీసులు భగ్నం చేసినందుకు నిరసనగా మండల కేంద్రంలోని తహసీల్ ఎదుట పార్టీ మండల అధ్యక్షుడు పెండ్యాల దిలీప్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సీఎం దిష్టి బొమ్మను దహనం చేస్తుండగా స్థానిక ఎస్సై వినయ్‌కుమార్ వారిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ తరలించారు. నాయకులు గాలి రాజు, బాణాల శ్రీనివాస్, గుగులోతు మధు నాయక్, కందుకూరి రజనీకర్, వెలిశాల శ్రీనివాస్, దొరం శ్రీను, శ్రావణ్‌కుమార్, పిట్టల రమేష్, కుమార్, ప్రశాంత్, ప్రవీణ్ ఉన్నారు.

రోడ్ల నిర్మాణానికి రూ.25 కోట్ల మంజూరు


మాట్లాడుతున్న మారుజోడు రాంబాబు

రఘునాథపల్లి: రోడ్ల సౌకర్యాలు నోచుకోని మండలంలోని పలు తండాలు, మారుమూల గ్రామాలకు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకొని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్‌ల సహకారంతో రోడ్ల నిర్మాణానికి రూ. 25 కోట్ల నిధులు మంజూరు చేశారని జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మంజూరైన రోడ్ల వివరాలు వెల్లడించారు. ఎమ్మెల్యేగా కడియం భారీ మెజార్టీతో గెలిచాక గజ్వేల్, సిద్దిపేట తరహాలో స్టేషన్‌ఘన్‌పూర్‌ను అభివృద్ధి చేస్తారని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ మల్కపురం లక్ష్మయ్య, తూముకుంట్ల సురేందర్‌రెడ్డి, పెండ్లి మల్లారెడ్డి, గైని శ్రీనివాస్, ఎండీ బాషుమియా, వెంకట్‌నాయక్, దొరగొల్ల యాదగిరి, గాజులపాటి మహేందర్, హుస్సేన్, గట్టేశం, కుర్ర రాజు, రాజిరెడ్డి, బిర్రు మధు, వెంకటేష్‌యాదవ్, రాజేందర్ నాయక్, రేను కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే పేదలకు మేలు

రఘునాథపల్లి: కాంగ్రెస్ పాలనలోనే పేదలకు మేలు జరిగిందని నిడిగొండ పీఏసీఎస్ చైర్మన్, కాంగ్రెస్ నేత గంగిడి నర్సింహారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నిడిగొండలో జరిగిన గ్రామ శాఖ ఎన్నికలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలు మోసపోయాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అందజేసే సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కాంగ్రెస్ గ్రామశాఖ ఎన్నికలో అధ్యక్షుడిగా ఎండీ అబ్బాస్‌మియా, ప్రధాన కార్యదర్శిగా జక్కుల కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్ బిర్రు లక్ష్మినర్సింహులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొళ్ల రవిగౌడ్, జిల్లా నాయకులు లిగాల జోగారెడ్డి, పెద్దగోని పెద్దశ్రీనివాస్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

మాణిక్‌రావు ఠాక్రేను కలిసిన ఇందిర



స్టేషన్‌ఘన్‌పూర్: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్ రావు ఠాక్రేను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం



నర్మెట: కేంద్ర , రాష్ట్రాల్లో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హన్మంతారావు అన్నారు. ఈనెల 17న హైదరాబాద్ తుక్కుగూడలో తలపెట్టిన సోనియాగాంధీ బహిరంగసభ నేపథ్యంలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌కు వెళ్లి తిరిగి వస్తూ గురువారం మండలకేంద్రంలో కాసేపు ఆగి టీ తాగారు. ఈ సందర్భంగా ఆయనను గమనించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సరాబు మధు, బాల్ సింగ్, గొట్టె వెంకటయ్య, హరియా నాయక్, కళ్యాణం ఎల్లయ్య, జంజాల ప్రశాంత్ ఆయనతో మాట్లాడారు.

'రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే'

బచ్చన్నపేట: రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొంది అధికారంలోకి రానుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 17వ తేదీన హైదరాబాద్‌లోని తుక్కుగూడలో నిర్వహించే బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నారాయణరెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్, ఎల్లయ్య, భాస్కర్ ఉన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ



జనగామ రూరల్: మండలంలోని వెంకిర్యాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అన్నపూర్ణ న్యూట్రిషన్ ట్రస్ట్, చిర్ర సాయిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రూ.20 వేల విలువ గల నోట్‌బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకుడు నరేందర్‌రెడ్డి, హెచ్ఎం దూడల రమేష్, గొట్టె కనకయ్య, సర్పంచ్ నర్సయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



లింగాలఘణపురం/కొడకండ్ల: ఈ నెల 22న హైదరాబాద్‌లో నిర్వహించే కల్లుగీత కార్మిక సంఘం మహాధర్నా పోస్టర్లను గురువారం లింగాలఘణపురంలోని గౌడ సంఘం భవనంలో, కొడకండ్ల మండల కేంద్రంలోని సర్వాయి పాపన్న విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్య మాట్లాడుతూ మహాధర్నాకు గీత కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు మహేందర్, కుమారస్వామి, వెంకటేశ్, అయోధ్య, శ్రీనివాసు, సమ్మయ్య, ఆమోధ్య, కుమారస్వామి, పనస చంద్రమౌళి, శ్రీశైలం, దూలం సతీష్ ఉన్నారు.

గుర్తింపు కార్డులను రెన్యూవల్ చేసుకోవాలి

బచ్చన్నపేట: భవన నిర్మాణ రంగ కార్మికులు గుర్తింపు కార్డులను రెన్యూవల్ చేసుకోవాలని సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో దండుగుల రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిర్మాణ రంగం వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న కార్మికులకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అందించాలని కోరారు. గృహలక్ష్మి పథకంలో కార్మికులకు అధిక ప్రాధాన్యత కల్పించాలన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, యాదగిరి. చిరంజీవి,రమేష్, సిద్దులు, బాలసిద్దులు, అంజయ్య, బాలరాజు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

జనగామ రూరల్: ఈనెల 16వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టే ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంగ్రామ సభను విజయవంతం చేయాలని తెలంగాణ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫేడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు రాపర్తి రాజు పిలుపునిచ్చారు. గురువారం ఇక్కడ ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల నుంచి ఉద్యోగులు వెట్టి చాకిరి చేస్తూ ఇబ్బందులు పడుతున్నారని, వారిని పర్మనెంట్ చేస్తామని చెప్పి నేటికీ చేయకపోవడం సరికాదన్నారు. వెంటనే ఉద్యోగులను పర్మనెంట్ చేసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్వరూప, సబితా, ఉమా మహేశ్వరీ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

ఘనంగా హిందీ భాషా దినోత్సవం

జఫర్‌గఢ్: హిందీ భాషా దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం గణేష్‌రెడ్డి మాట్లాడుతూ హిందీ భాష గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు శ్రవణ్‌కుమార్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుంది

దేవరుప్పుల: అకాల మృతి చెందిన అన్నారపు సోమన్న కుటుంబాన్ని మంత్రి దయాకర్‌రావు సహకారంతో అన్ని విధాలుగా బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని ఆ పార్టీ మండల సమన్వయకర్త పల్లి సుందర్‌రామిరెడ్డి హామీ ఇచ్చారు. గురువారం మండలంలోని సింగరాజుపల్లిలో అన్నారపు సోమన్న మృతదేహానికి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించి సంతాపాన్ని వ్యక్తం చేశారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

తరిగొప్పుల: గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీఓ ఆగా మిస్సా అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పల్లెప్రగతి పనులను పరిశీలించి, అబ్దుల్‌నాగారంలో జీపీ రికార్డులను తనిఖీ చేశారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, జీపీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట: మండల కేంద్రానికి చెందిన దేవరకొండ కిష్టయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులకు కేబీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండి వెంకట్‌రెడ్డి రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు. గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

చిల్పూరులో..

చిల్పూరు: మండల కేంద్రంలోని చిల్పూరుగుట్టకు చెందిన ఎల్లమ్మగుడి చైర్మన్ నారగోని రాజు తండ్రి మల్లయ్య గుండెపోటుతో మృతిచెందాడు. కాగా, గురువారం గౌడ సంఘం నాయకులు సంఘం చిట్టీ నుంచి రూ. 10 వేలను ఆర్థిక సాయం రాజుకు అందజేశారు.

బియ్యం అందజేత

జఫర్‌గఢ్: తిడుగు గ్రామానికి చెందిన మాదారపు యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పార్టీ బృందంచే బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం గురువారం అందజేశారు.

ఆరోపణలతో సంబంధం లేదు

లింగాలఘణపురం: మండలంలోని కళ్లెం పీఏసీఎస్‌లో 2014లో జరిగిన అవకతవకలపై ఎలాంటి సంబంధం లేదని పీఏసీఎస్ చైర్మన్ ఉపేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాలక వర్గం 2020లో వచ్చిందని, గతంలో జరిగిన అక్రమాలపై అప్పటి సీఈఓ రవీందర్‌రావుపై ఉన్నతాధికారులు చర్య తీసుకున్నారని వివరించారు.

పోచమ్మ బోనాలు

చిల్పూరు: మండల కేంద్రంలో బుధవారం రాత్రి పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలతో కలిసి ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బోనం ఎత్తుకుని పోచమ్మ తల్లికి సమర్పించారు.

బచ్చన్నపేట: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం వైభవంగా బోనాలు చేశారు. శ్రావణ మాస చివరి రోజున గ్రామస్తులు ఊర దేవతలకు బోనాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

అక్టోబర్ 7 నుంచి శిక్షణ తరగతులు

పాలకుర్తి: అక్టోబర్ 7, 8 తేదీల్లో నిర్వహించే రైతు చైతన్య శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య, కార్యదర్శి భూక్య చందు నాయక్‌లు కోరారు. గురువారం మండలంలోని గూడూరులో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు మాచర్ల సారయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు.

సంతానం కలగలేదని వివాహిత ఆత్మహత్య

పాలకుర్తి టౌన్: సంతానం కలగలేదని పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మండలంలోని అయ్యంగారిపల్లిలో జరిగింది. గురువారం పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. అయ్యంగారిపల్లికి చెందిన ముస్కు సునీత(24)కు మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. బుధవారం భర్త కుమార్‌తో కలిసి పత్తి చేనుకు మందు కొట్టేందుకు వ్యవసాయ బావిద్దకు వెళ్లింది. సంతానం కలగడంలేదని మనస్థాపంతో సునీత పురుగులమందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. వెంటనే జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తండ్రి గొట్టుకుల వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తాళ్ల శ్రీకాంత్ తెలిపారు.